Postal Regd. No. VSP-142/07-09

**✶ యేసుక్రీస్తు అందరికి ప్రభువు**

CHRISTAVANAADU
Telugu Fortnightly

Head Office : 17-108, Sanjay Gandhi Colony,
Hanumanthavaka Junction,
opp.L.V.Prasad Eye institute, Visakhapatnam - 40

RNI APTEL /2006/17980
e-mail: christavanaadu1@yahoo.co.in

# క్రైస్తవనాడు

**ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక**

విశాఖపట్నం    సంపుటి : 2    సంచిక : 4    ఎడిటర్ : వై. కనకరాజు    2007 అక్టోబర్ 1-15    పేజీలు : 8    వెల : రూ. 5/-

**✶రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.**

**✶ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు.**




ఒకప్పుడు లోకంలో జ్ఞానంగా అన్పించు పుస్తకాలెన్నో నేడు వెలవెలబోతున్నాయి. నేడున్న శాస్త్రసాంకేతిక విజ్ఞానమటువంటిది మరి. నేటి మానవ విజ్ఞానంలో ఒకనాడు గొప్ప గ్రంథాలుగా విలసిల్లినవెన్నో నేడు ప్రశ్నార్థకంగా మారుట చూస్తున్నాం. విమర్శించబడుట చూస్తున్నాం. కొట్టివేయబడుట చూస్తున్నాం. కాని బైబిలైతే నేటికిని తన ఉనికిని లోకానికి నిరూపిస్తూనే ఉందని బైబిలు పండితులెందరో చాటుతున్నారు. ఎందుకు బైబిలుకు అంతటి విశిష్టత అని అడిగితే..అందున్న లేఖనాలు ఎన్నివేల సంవత్సరాల క్రితం వైననూ నేడున్న విజ్ఞానాన్ని సవాలు చేసేవిగా కానవస్తాయని పండితుల అభి ప్రాయం. నేడు శాస్త్రసాంకేతిక పరిజ్ఞానంతో మనం తెలుసుకొన్నవెన్నో ఆనాటిదినాల్లోనే ప్రభువు తనవారితో అలవోకగా మాట్లాడినట్లు మనం బైబిలునందు కొత్తనిబంధనలో చూడగలం. ఆలాగుననే బైబిలు మొదటిభాగమైన పాతనిబంధనలోను చూడగలం. మచ్చుకు కొన్ని చూద్దాం

చంద్రుడు స్వయం ప్రకాశకుడు కాడని, సూర్యుని వెలుతురు గ్రహించి భూమిపైకి వెన్నెలలా పంపు అద్దం లాంటివాడని శాస్త్రం ప్రకటించింది. దాన్నిబట్టి సూర్యుడు ప్రకాశించకపోతే చంద్రుని పని సరి అని తెలుసుకున్నాం.

2లో...

**మినిస్ట్రీలు చేస్తున్నదేమిటి? చేయవలసినదేమిటి?**

**✦అదృష్టాంకెలు✦రోజులు✦రంగులు×యేసుక్రీస్తు...**

**... మీరెటువైపు?** 7లో...

**సంఘాలలో... బోధకుల- విశ్వాసుల పాత్ర**

**చాకిరేవు** 5లో...



**దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం** 3లో...

## హైదరాబాద్‌లో ప్రపంచ మిలిటరీ గేమ్స్



క్రైస్తవనాడు ప్రతినిధి, హైదరాబాద్: ఈనెల 19న ప్రపంచ నాల్గవ మిలిటరీ క్రీడోత్సవ సంరంభానికి హైదరాబాద్‌లోని గచ్చిబౌలీ స్టేడియంలో తెరలేవనుంది. ఈ పోటీల్లో మొత్తం 102 దేశాలకు చెందిన 5000 మంది అథ్లెట్లు పాల్గొనబోతున్నారు. ఆసియాల్లోనే మొట్టమొదటిసారిగా జరుగుతున్న ఈ పోటీలకు భారత్... అందునా హైదరాబాద్ అతిథ్యం ఇవ్వబోతుండడం గర్వకారణమైన విషయం. 8 రోజులపాటు జరిగే ఈ పోటీల ప్రారంభ, ముగింపు వేడుకలకోసం గచ్చిబౌలీ స్టేడియంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు మొదలయ్యే ప్రారంభవేడుకలు సుమారు నాలుగు గంటలపాటు సాగుతాయి. రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ పోటీలను ప్రారంభిస్తారు. పలు దేశాలకు చెందిన అంతర్జాతీయ అథ్లెట్లు వెంటరాగా ఏథెన్స్ ఒలింపిక్స్ రజత పతక విజేత రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్ క్రీడల జ్యోతి ప్రజ్వలనగావిస్తాడు.

ఈ పోటీల వేడుకలతో రంజాన్, విజయదశమిల కంటే ముందుగానే హైదరాబాద్‌కు పండుగ కళ

(మిగతా 2వ పేజీలో...)

## వచ్చే మార్చి నాటికి డ్రైవింగ్ లైసెన్స్‌లకు స్మార్ట్ కార్డులు

క్రైస్తవనాడు ప్రతినిధి: న్యూఢిల్లీ రాష్ట్రాలలో రీజనల్ ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయాలకు ఎలక్ట్రానిక్ అనుసంధానం అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్స్‌లు, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ల కోసం స్మార్ట్ కార్డులు జారీ వచ్చే మార్చి నాటికి పూర్తి చెయ్యాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కేంద్ర షిప్పింగ్, రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి టి.ఆర్.బాలు తెలిపారు. ఇటీవల జరిగిన రెండవ ఇంటర్నేషనల్ రోడ్ ఫెడరేషన్ ప్రాంతీయ సదస్సులో మంత్రి ప్రసంగించారు. నేషనల్ రోడ్డు రవాణా విధానం కోసం వేసిన కమిటీ తమ నివేదికను ఈ మధ్యనే సమర్పించిందని, రోడ్డు, రవాణా, రోడ్డు రంగం మెరుగుదల కోసం నివేదిక దిశా నిర్ధేశం చేసిందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ నివేదిక పరిశీలనలో ఉందని ఆయన తెలిపారు.

పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ తాజాగా అందిన డేటా ప్రకారం 2005లో 4,40,000 ప్రమాదాలు జరగగా, 95 వేలమంది చనిపోయారని మంత్రి చెప్పారు. ప్రభుత్వం రోడ్డు భద్రతకు సంబంధించిన విషయాలకు ఒక కమిటీ వేసిందని, రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిర్వహణ కోసం అంకిత భావం గల ఒక యంత్రాంగాన్ని ప్రవేశపెట్టాలని ఈ కమిటీ సూచించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కమిటీ నివేదిక కూడా ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు ఆయన చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఢిల్లీ ముఖ్యమంత్రి శ్రీమతి షీలాదీక్షిత్ పాల్గొన్నారు.

## ఆర్థికం... ఇక అంతా తెలుగులో!

క్రైస్తవనాడు ప్రతినిధి, హైదరాబాద్: సచివాల యంలో తెలుగును పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు అధికార భాషా సంఘం చేస్తున్న కృషి ఫలిస్తోంది. వివిధ శాఖల కార్యకలాపాలను ఇకపై తెలుగులోనే నిర్వహించే దిశగా తొలి అడుగులు పడు తున్నాయి. ముందుగా కీలకమైన ఆర్థిక శాఖలో ఈ నిర్ణయం అమలుచేస్తూ ఆ శాఖ ముఖ్య కార్యదర్శి ఐవైఆర్ కృష్ణారావు ఉత్తర్వులు (సర్క్యులర్ నోట్ నెం: 24470/అధికార భాష/01/2007) జారీ చేశారు. 'మన జీతభత్యాలను ప్రజల డబ్బుతో పొందుతున్నందున, ప్రజల తెలుగుభాష నందు మన కార్యవ్యవహారాలు నిర్వహించడం మన ఉద్యోగ ధర్మం' అని ఆయన ఆ ఉత్తర్వుల్లో సూచించారు. ఆర్థిక శాఖలోని ఎనిమిది విభాగాలలో ఈ నిర్ణయా న్ని అమలు చేయాల్సిందిగా ఆ ఉత్తర్వుల్లో కోరారు.

## నాలుగైదేళ్లలో భారీగా ఉద్యోగ నియామకాలు

క్రైస్తవనాడు ప్రతినిధి, న్యూఢిల్లీ: చమురు, సహజ వాయు రంగాల్లో అగ్రగామిగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థ ఓఎన్‌జీసీ కూడా మానవ వనరుల కొరత ఎదుర్కొంటోంది. ప్రైవేటు సంస్థలు, విదేశీ కంపెనీలు ఎక్కువ వేతనాలు ఇస్తుండటంతో ఓఎన్‌జీసీ సిబ్బంది అటువైపు మొగ్గు చూపుతున్నారు. ఈ నేపథ్యంలో వలసల్ని ఆపేందుకు, సుశిక్షితులైన సిబ్బంది నియామకానికి సంస్థ ప్రత్యేక వ్యూహాలు రూపొందిస్తోంది. భారీ ఎత్తున నియామక ప్రక్రియ చేపట్టడంతోపాటు, రాజీనామా చేసి వేరే సంస్థల్లో చేరిన వారినీ వెనక్కు పిలుస్తోంది. ఈ విషయాన్ని ఓఎన్‌జీసీ మానవ వనరుల విభాగం (హెచ్‌ఆర్) డైరెక్టర్ ఎ.కె.బల్యాన్ ఇటీవల జరిగిన విలేఖరుల సమావేశంలో తెలిపారు. 'ప్రస్తుతం ఓఎన్‌జీసీ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య సుశిక్షితులైన సిబ్బంది ప్రైవేటు కంపెనీలకు వెళ్లిపోవడం. వేతనాల్లో వ్యత్యాసం ముఖ్యకారణం. ఈ అంతరాన్ని పూడ్చాల్సిన అవసరం ఉంది' అని ఆయన పేర్కొన్నారు. జియోసైంటిస్ట్‌లు, జియాలజిస్టులు, డ్రిల్లింగ్, ప్రొడక్షన్, రిజర్వాయర్ ఇంజినీర్ల కొరత ఎక్కువగా ఉందని, ఈ విభాగాల్లో భారీ ఎత్తున నియామక ప్రక్రియ

(మిగతా 4వ పేజీలో...)

**✶ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరం**




# మహిమోన్నతుడు

*(మొదటి పేజీ తరువాయి...)*

ప్రకాశంలేని చంద్రుని ఊహించండి! అంతా చీకటే కదా. ఈ విషయమై ప్రభువు ఏమంటున్నారో చూస్తే ఆశ్చర్యమే కలగాలి. ఎందుకంటే ప్రభువు అలా అని నేటికి వేలసంవత్సరాలు గడిచాయి. ప్రభువేమన్నారో చూద్దాం....

**✶ చీకటి సూర్యుని కమ్మును, చంద్రుడు కాంతి ఇయ్యడు.**

ఆశ్చర్యం! ముమ్మాటికిని పైమాట ఆశ్చర్యకారణమే సుమా! ప్రభువైన యేసుక్రీస్తు తానే సృష్టికర్తనని పైలేఖనం ద్వారా చెప్పకనే చెప్పారని గ్రహించాలి. సృష్టించినవారే తాము సృష్టించిన వాటిని గూర్చి చెప్పగలరు. ఇతరులు చెప్పలేరు. కాబట్టి ప్రభువైన యేసుక్రీస్తును సృష్టికర్తయని మనం భావించుట సత్యదూరం కాదుసుమా! ఇంకొకమాట చూద్దాం..

**✶ నీవు ఒక వెంట్రుకనైనను తెలుపుగాగాని, నలుపుగాగాని చేయలేవు.**

నిజమే కదా! మానవవిజ్ఞానం ఎన్నిరకాల ఔషధాలు కనిపెట్టినను మన వెంట్రుకలను "శాశ్వతంగా" నలుపుగాని తెలుపుగాని చేయలేవు. ఎన్నో కనిపెట్టిన మనం ఈమాత్రం కనిపెట్టలేమా అన్పించవచ్చు. కనిపెడతాం అనుమాట క్రైస్తవులు నమ్ముటకు ఆస్కారం లేదు.. ఎందుకంటే మనం చేయలేమని ప్రభువు చెప్పారు కాబట్టి, ఆశ్చర్యకర విషయాలతో కూడిన శాస్త్రపరిజ్ఞానం నేడు ఎంత అభివృద్ధి చెందినను ఈ విషయంలో ఏమిచేయలేక చేతులెత్తేసినట్లు చూస్తున్నాం. కాదనలేని సత్యమిది. శాశ్వతంగా వెంట్రుకలను తెలుపు, నలుపుల్లోకి మార్చలేకున్నాం. ఆ మాటలు ప్రభువు పలికారు కాబట్టి క్రైస్తవులకంతనమ్మకం. ఇందునుబట్టి ఆయనను సృష్టితోబాటు మానవుల్ని కూడా సృజించినవానిగా నమ్ముతున్నాం. శరీరాన్ని చేసిన వానికేగా శరీరతత్వాన్ని గూర్చి తెలిసేదనే వాదననుబట్టి మానవుల్ని సృష్టించిన సృష్టికర్తగా ప్రభువైన యేసుక్రీస్తును ఘనపర్చుట మనకాశీర్వాదకారణం. ఎందుకంటే ఆయన మాటలు శాశ్వతం.

**✶ ఆకాశమును భూమియు గతించునుగాని నామాటలు ఏమాత్రమును గతింపవు.**

ప్రియమైన దేవునివారలారా! మనప్రభువైన యేసుక్రీస్తును గూర్చి మహిమకరంగా వర్ణించుటకు మనం ఏపాటివారం. ఆయన కృపలేనిదే మనమేమీ చేయలేం. బైబిలునందు ఆయన ఎన్ని మహిమలు కనబర్చారో తెలియని వారం కాము. మనం ఆయనగూర్చి చేసిందేమైనా ఉందంటే అది ఆయన మనకోసం చేసిందాంట్లో అణువంతమాత్రమేనని గ్రహించుకుందాం! జాగ్రత్తసుమా!

ఆయన తన మహిమను మరెవరికిని ఇచ్చువారుకారు, మహిమా, ఘనతా ప్రభావములు ఆయనకే చెల్లును, మనం నిమిత్తమాత్రులం. ఆయనను గూర్చి లోకాన ప్రకటించుటకు ఆయనచే ఆజ్ఞను పొందిన వారం మాత్రమే. ఆయన జతపనివారం. అనేకులకు పరిచారకులం.

**✶ నా మహిమను మరి ఎవరికిని నేనిచ్చువాడను కాను.**

ప్రియులారా! ప్రభువుకోసం అది చేస్తున్నాం, ఇదిచేస్తున్నాం మనంత గొప్పవారెవరూ లేరు అనుకుంటున్నారేమో. ఆయన తనకు మహిమ రావాలని మనచేత ఆ కార్యాలు చేయిస్తున్నారని గ్రహించు కుందాం. మనకే ఆ మహిమ అనుకుంటే అది అహంభావమే అవుతుంది సుమా! అటువంటివారు ప్రభువుచే మెత్తబడతారని లేఖనం స్పష్టంగా చెప్తుంది. జాగ్రత్తపడండి. మనం ప్రభువు పరిచర్యలో ఆయనచే వాడబడే సాధనాలమని గుర్తించుకుందాం. "మహిమో న్నతుడైన" ప్రభువుకే మహిమ అన్నించునట్లు మన జీవితాలను మలచుకుందాం. ప్రభువైన యేసుక్రీస్తు మనకటువంటి సహాయం దయచేస్తూనే ఉన్నారు, ఉంటారు.

**✶ దేవుని వాగ్దానములు ఎన్నియైనను అన్నియు క్రీస్తునందు అవునన్నట్టుగానే యున్నవి. గనుక "మనద్వారా" దేవునికి మహిమ కలుగుటకై అవి ఆయనవలన' నిశ్చయములై యున్నవి.** అన్నియును ఆయనవలనే నిశ్చయములై ఉన్నవి కాబట్టి వాటిలో మనం చేసిందెంత? ఆయన మనయందు నిశ్చయం చేసినంతైనా మనం మన బ్రతుకుకాలంలో చేసి ముగించి ఆశీర్వదింపబడదాం, ఆమెన్

**దేవుని సేవ, సాంఘిక సేవ, వ్యాపార వివరాలు ఒక్కొక్క ప్రాజెక్టు వివరాలు ఒక్క పోస్ట్‌కార్డ్ మీద ఇంగ్లీషులో వ్రాసి పంపండి.**

**ఇండియా క్రిస్టియన్ బిజినెస్ డైరెక్టరీ** లో

ఉచితంగా ప్రచురించబడును.

**సైమన్‌డేనీ, 7-7, సంజయ్‌గాంధీ కాలనీ, గవర్నమెంట్ డెయిరీఫారమ్, విశాఖ-40,** *christianbusinessdirectory@yahoo.com*

# ప్రపంచ మిలిటరీ గేమ్స్

**(మొదటి పేజీ తరువాయి...)**


వచ్చేసింది. రంజాన్ పండుగకోసం గల్ఫ్ దేశాలనుంచి వస్తున్న బంధువులతోపాటు అదే విమానాలనుంచి మిలిటరీ క్రీడాకారులు కూడా దిగుతుండడంతో హైదరాబాద్ విమానాశ్రయం కళకళలాడుతోంది. బ్రెజిల్, రష్యా దేశాలకు చెందిన ఆటగాళ్లు కూడా గల్ఫ్ ప్రాంతాల నుంచే రావాల్సి ఉండడంతో గల్ఫ్ విమానాలు కిటకిటలాడుతూ వస్తున్నాయి. హైదరాబాద్ వీధుల్లో ఆట గాళ్లకు స్వాగతం పలికే జెండాలు, బ్యానర్లు, గేమ్స్ మస్కట్ బ్రేవోలను ఏర్పాటుచేశారు. నాలుగు దేశాలకు చెందిన రక్షణ శాఖ మంత్రులు, ఇతర సీనియర్ అధికారులు కూడా పోటీలకు హాజరవుతున్నారు.

పోటీల ప్రారంభ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించే పలు నృత్య కార్యక్రమాలను ప్రదర్శించబోతు న్నారు. రాష్ట్రానికి చెందిన అన్నిజిల్లాల నుంచి ముఖ్యంగా తెలంగాణా ప్రాంతానికి చెందిన గిరిజన తెగల నృత్యాలను ప్రదర్శిస్తారు. దీనికి సంబంధించి పూర్తి రిహార్సల్స్ జరిగాయి. కాగా ఈ ప్రారంభ కార్యక్రమానికి ప్రవేశం ఉచితమే అయినా ప్రత్యేక పాసులు ఉన్నవారిని మాత్రమే అనుమతిస్తారు. ఈ క్రీడలలో అతిథ్యదేశం భారత్ 196 మంది సభ్యుల భారీ బృందంతో పాల్గొంటోంది. మొత్తం 13 క్రీడాంశాలలో సెయిలింగ్, ట్రయాథ్లాన్ అంశాలు ముంబయి లోను, మిగిలిన 11 అంశాలను జంటనగరాలలోని అరడజనుకు పైగా వేదికల్లోనూ నిర్వహిస్తారు. ఈ క్రీడల కోసం భారత రక్షణ మంత్రిత్వశాఖ 127 కోట్ల రూపాయలు వ్యయం చేస్తుండగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్రీడాగ్రామం కోసం 65 కోట్లు ఖర్చు చేసింది. ఇంకా 2 వేల మంది అథ్లెట్లకు వసతి సౌకర్యాలు కల్పిస్తోంది.

**మొత్తం 1076 పతకాలు:**

341 స్వర్ణాలతోపాటు మొత్తం 1076 పతకాలకోసం జరిగే ఈ పోటీల్లో చైనా, రష్యా, ఇటలీ దేశాలు పతకాల పట్టికలో అగ్రస్థానాల్లో నిలిచే అవకాశాలున్నాయి. ఇరాక్ యుద్ధంలో పనిచేసిన అమెరికా, తదితర దేశాలకు చెందిన సైనికులు క్రీడాకారులుగా ఇక్కడికి వస్తుండడంతో భద్రతను మరింత పెంచుతున్నారు. అత్యవసరాల కోసమని నాలుగు హెలికాప్టర్లను సిద్ధంగా ఉంచుతున్నారు.

ఇంకా మిలిటరీ సూపర్‌పవర్స్ జర్మనీ (207), చైనా (200), రష్యా (178) కూడా భారీస్థాయిలో ఆటగాళ్లను దించుతున్నాయి. కాగా ఇటలీలోని కాంటానియాలో జరిగిన గత క్రీడల్లో భారత్ ఒకే ఒక్క కాంస్య పతకం (బాక్సింగ్‌లో) సాధించింది. అయితే ఈసారి పోటీల్లో బాక్సింగ్, రెజ్లింగ్, అథ్లెటిక్స్ అంశాల్లో పలు పతకాలు సాధిస్తుందని భావిస్తున్నారు. భారత్‌నుంచి అనిల్‌కుమార్, చథోలీ హజ్మా, సతీష్‌పాల్, సగయరాజ్‌లు పతకాలు సాధించే అవకాశాలున్నాయి. షూటింగ్‌లో పెంబాత మాంగ్, విజయ్‌కుమార్, సరోజా కుమారి బరిలోకి దిగుతున్నారు.




**క్రైస్తవనాడు**
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

*కమిషన్‌పై మార్కెటింగ్ చేయుటకు ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించండి.*

***సెల్: 9346960601,9849134647***


**గమనిక**

**✶ గుర్తువున్న వచనాలు పరిశుద్ధ గ్రంథమైన బైబిల్‌లోనివి.**


# క్రైస్తవనాడు లో ప్రకటన ధరలు

| బ్లాక్ & వైట్‌లో | పూర్తి పేజీ | అరపేజీ | పావుపేజీ |
|---|---|---|---|
| ముందర పేజీ | ***** | 3,500/- | 2,000/- |
| మధ్య పేజీల్లో | 5,000/- | 2,800/- | 1600/- |
| చివరి పేజీ | 8,000/- | 4,500/- | 2,500/- |

| కలర్‌లో | పూర్తి పేజీ | అరపేజీ | పావుపేజీ |
|---|---|---|---|
| ముందర పేజీ | ***** | 8,000/- | 4,500/- |
| మధ్య పేజీల్లో | 8,000/- | 4,500/- | 2,500/- |
| చివరి పేజీ | 16,000/- | 9,000/- | 5,000/- |

వివరాలకు

సెల్ నెం.9346960601,9849134647 9393121588, 9866113513

**మీ ప్రకటనలు ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాల్లో తెలుస్తాయని గమనించండి. 6 నెలలు లేక సంవత్సర కాంట్రాక్టుకు "ప్రత్యేక రిబేటుకై" ఎడిటర్‌ను సంప్రదించండి.**

**క్రైస్తవనాడు పాత పేపర్లు మిస్సయిన వారికి అపూర్వ అవకాశం !**

మొదటిసంచిక 2006 ఆగస్టు 20 నుండి వచ్చిన మొదటి సంవత్సర 24 క్రైస్తవనాడు పేపర్లు A-4 సైజ్ జెరాక్స్ కాపీలు అందమైన 'స్పైరల్ బైండింగు'తో లభించును. కావలసినవారు సంప్రదించండి. పోస్టేజీతో కలిపి రూ.400/- మాత్రమే. ఎం.ఓ. చేసి పొందండి.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి :2 సంచిక : 4 అక్టోబర్ 1-15, 2007

# మేల్కొనాలి

ఆంధ్రా అంతటా ఈమధ్యకాలంలో అన్యమత ప్రచారం పేరిట క్రైస్తవాన్ని గురించి తర్జనభర్జనలు జరుగుతున్నాయి. మీడియాలో ఈవిషయమై ప్రచారం ముమ్మరంగా కనబడుతుంది వినబడుతుంది. కొందరి వ్యక్తులను గూర్చి మతబోధకులని కూడా ప్రచారంలో ఉంది. క్రైస్తవులు అంటే మతస్థులా? లోకంలో భిన్న మతాలు ఉండుటవలన క్రైస్తవాన్ని కూడా ఒక మతంగా ఎవరైనా భావించవచ్చు. దాన్ని మనం విభేదించేది లేదు సరికదా సరిపెట్టుకుంటున్నాం. ఎందరో క్రైస్తవనాయకులు మనకున్ననూ వారిలో ఎవరూ క్రైస్తవం మతం కాదని “మార్గమని” అదే మీడియాలో ఖండించే వివరణలు ఇచ్చుటలేదు. పూర్వపుదినాలలో బైబిల్ సరిగా అవగాహన లేకపోవుటచే ఎవరేమన్నా మనకెందుకులే అనుకునేవారు. కాని నేటి దినాలలో ఎందరో పండితులు, పెద్దలు ఉన్నారు. ఆర్థిక స్థితిమంతులకైతే లెక్కేలేదు. ఎందరున్నను క్రైస్తవం మీద విమర్శలు వస్తే తక్షణం స్పందించు వారుఎందరు? అటువంటి వారని వేళ్ళమీద లెక్కపెట్టవచ్చు. విమర్శకు ప్రతివిమర్శ చేయుట మా అభిమతం కాదు సద్విమర్శచేయాలనేది మా అభిప్రాయమని గ్రహించగలరు. బైబిల్ నందున్నది మాత్రమే చెప్పమంటున్నాం. అది ప్రకటించుట దేశానికి వ్యతిరేకత కాదే! దేశ సార్వభౌమత్వానికి అది ఏమాత్రం భంగకరం కాదు. మనదేశ సార్వభౌమత్వానికి లోబడి విమర్శలను ఖండిస్తూ సత్యాన్ని వెంటనే విపులీకరిస్తూ ప్రకటన చేయొచ్చు. ఎన్నో విషయాలలో మేము పెద్దలం అధికారులం అనుకునేవారు ఇలాంటి విషయాలలో తగువిధంగా స్పందించాలని సామాన్య క్రైస్తవులు సహా ఎందరో తమ అభిప్రాయం వెలిబుచ్చుతున్నారు. ఖండించి తగు విధంగా స్పందించు వారెందరో ఉన్ననూ వారికి ఆర్థికపర ఇబ్బందులు ఎన్నో. అందువల్ల వారు మిన్నకుంటున్నారని తెలుస్తుంది. ప్రియులారా! క్రైస్తవులు మతప్రచారం చేయువారు కాదని, మభ్యపెట్టి మతాన్ని మార్చువారు కారని లోకానికి తెలిసేదెప్పుడు. లోకం మనగూర్చి అలా అపోహపడుతుందిఅంటే మనలో కొందరి విచక్షణారహిత ప్రవర్తనే అని తెలుస్తోంది. ఇకపైనయినా అటువంటి క్రైస్తవమార్గ ప్రచారకులు మేల్కొనాలి. సత్యదూరం కాని విధంగా సత్యవంతుని గురించి తెలుసుకొని బోధించాలి. మనమాటలు ఆలకించువారిని ఆలోచింపచేయాలి, ఆశ్చర్యపర్చాలి, ఆనందింపచేయాలి. అప్పుడే మనంప్రకటించు సువార్తకొకఅర్థం, పరమార్థం ఉంటుంది. ఎదుటివారిని కించపరుచునట్లు ఎవరూ ఎవరిని గూర్చి ప్రకటించినా అది మంచి పరిణామం కాదు. దేశసార్వభౌమత్వాన్ని, వాక్స్వతంత్ర్యాన్ని, దేశం మనకు ఇచ్చిన స్వేచ్ఛను మనం సక్రమంగా వాడుకొనువారిగా గుర్తింపబడాలి. మహిమకరంగా జీవిస్తూ, దేశప్రజలను సర్వోతోముఖాభివృద్ధివైపు నడిపించు వారు ఎందరో మేల్కొలుపుతూనే ఉన్నారు. మతం మత్తులో ఉన్నవారు ఎవరైనా ఇప్పటికైనా మేల్కొనాలి. దేశానికి, మనకి అదేశ్రేయస్కరం.

“ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తమును.........మా కొరకు ప్రార్థించుడి” (2 థెస్స 3:1)

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

“క్రైస్తవనాడు” ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్సు సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలియజెప్పటకు చేయు ప్రయత్నమే ఈ “దేవునిజ్ఞానం - మానవ విజ్ఞానం” శీర్షిక ముఖ్యోద్ధేశము.

16

## భూమిని గూర్చి శాస్త్రవేత్తలు..... | భూమిని గూర్చి దేవుని గ్రంథంలో.....

### బైబిల్ × సైన్స్

దేవుడు తన పిల్లలు భవిష్యత్తులో ఇంకేవి చేస్తారో కూడా వ్రాయించారు తన జ్ఞానగ్రంథమైన బైబిలులో. వాటని చూసినట్లయితే...

**✶రాళ్ళ కరిగించి రాగి తీయుదురు. గాఢాంధకారములోను మరణాంధకారములోను ఉండు రత్నములను వెదకుచు వారు భూమ్యంతముల వరకు సంచరింతురు**

తన పిల్లలు చేసే క్రియలు క్రీస్తు పూర్వంలోనే తన భక్తుడైన (కుమారుడు) యోబు నోట దేవుడు పలికించారు. ఇవన్నీ నేటి దినాలలో జరుగుతున్న కార్యాలే! గాఢాంధకారము అంటే వెలుగు అనేది ఉండదు. ఉదాహరణకు మనుష్యులు ప్రక్కప్రక్కనున్నను పోల్చుకోలేని చీకటన్నమాట. దీనికన్నా ఘోరంగా ఉండేది మరణాంధకారం. వీటన్నింటిలో కూడా మనుష్యులు దీపాల వెలుగుతో వాటి లోపల వున్న ఖనిజాలను వెలికి తీస్తున్నారు.

మరికొన్ని లేఖనాల సత్యము బైబిలునుండి...

**✶ బండలలో వారు బాటలు కొట్టుదురు. వారి కన్ను అమూల్యమైన ప్రతి వస్తువును చూచును.**

**నీళ్లు ఓడిగిలిపోకుండ వారు జలధారలకు గట్టు కట్టుదురు.**

దేవుడు పై వాక్యంలో బండలలో (కొండలలో) మనుష్యులు రోడ్లు వేయడం మరియు నీళ్లు వృధాగాపోకుండా డ్యామ్‌లు కట్టడం గురించి దేవుడు చెప్పుతన్న మాటలివి. ఎన్నో ఏళ్ల క్రితం సమాధి అయిన వస్తువులను నేడు బయటికి (వెలికి) తీస్తున్నారు. వాటిపైన పరిశోధనలు చేస్తున్నారు. నేటి ప్రపంచానికి తెల్పిన ఆశ్చర్యకర శాస్త్రీయ వివరణలు ఎన్నోయేళ్ళకు ముందే దేవునని భవిష్యత్తు ఎరుగనివాడని అంటామా? నేడేమి జరుగుతుందో తెలుసుకోలేక మానవులు సతమతమవుతుంటే భవిష్యత్తు ఏంచెప్పగలరు? ఆలోచించండి? పైమాటలు మానవుడు చెప్పినవికావని మనకు అర్థమవుతుంది. భవిష్యత్తు చెప్పేవాడు దేవుడేగాని మానవుడు ఎన్నటికినికాదు. మానవుని ప్రారంభం నుండి వారు ఏంచేస్తారో ఏంచేయబోతారో చెప్పిన దేవుడికి మనమీద ఎంత ప్రేమ, శ్రద్ధ ఉందో లేఖనాల ధ్యానిస్తూ గ్రహిస్తే మనకర్థమవుతుంది.

దేవుని పనులు చేయటయందు ఏశ్రద్ధా లేనివారుగా ఎందరో కనబడుతుంటారు. అవసరాలకు దేవుని ఉపయోగించుకుంటారే గాని నువ్వే నాకవశరం అని దేవునితో చెప్పి ఆయనను నిత్యం ఆరాధించేవారు ఆయన పనిచేసేవారు తక్కువయ్యారు. దేవునితో నడిచేవారు ఉన్నారంటే అనుమానమే. దేవున్ని నిత్యం కోర్కెలుకోరేవారే ఎక్కువయ్యారు. అయినను దేవుడు దీర్ఘశాంతం వహించి వారి అక్కరలను తీరుస్తున్నారు. అప్పుడైనా దేవుని నమ్మాలిగా అవసరం తీరిన తరువాత మర్చిపోవడం అలవాటైనవారెందరో నిత్యం ఇలాచేస్తున్న వారెవరైనా దేవుడు ఏమి అనడు, ఏం చేయలేడు అని అనుకుంటున్నారా? అయితే ఈ లేఖనం అలాగున భ్రమించేవారు మార్పు చెందిదేవునిలో ఆనందించుటకు.....

**✶ దేవుడు ఎట్లు తెలిసికొనును మహోన్నతునికి తెలిసియున్నదా? అని వారను కొందురు**

దేవుడు ఇచ్చిన గాలి, నేల, నీరు, నింగి మరియు నేలమీద పండుతున్న ప్రతి ఆహారఫలాలను అనుభవించినందుకు లెక్క చెప్పవలసియున్నది. దేవుడు ఇచ్చినవన్ని “ఉచితంగా” అనుభవించిన మానవుడిని దేవుడు అంతసులువుగా వదలరని తెలుసుకోవాలి. దేవుని గురించి ఒకక్షణమైన ఆలోచించని మనిషిని ఆ మనిషి నివసిస్తున్న భూమిని భవిష్యత్తులో దేవుడేమి చేయనున్నారో తదుపరి సంచికల్లో వివరిస్తాం.

**దేవుని మరకండి! దేవునికై బ్రతకండి!!**
**దైవాశీస్సులు పొందండి!!!**
**పత్రిక కొరకు ప్రార్థించండి.**

సేకరణ, వివరణ:
వై.ఎల్.రవిరాజు

**క్రైస్తవనాడులో ప్రచురించు బైబిలుకు సంబంధించిన ప్రతి వివరణ అనంతమైన దేవుని జ్ఞానంలో కొంతమాత్రమే. మరెక్కువ తెలుసుకొనుటకు మీ సందేహాలను వ్రాయండి. మీ, మా క్రైస్తవనాడులో వివరణాత్మకంగా ప్రచురించుటకు అవకాశం ఇచ్చినవారిలో మీరు ఒకరై ఉండాలనే మా ఆకాంక్ష.**

మీ అడ్వర్టైజ్‌మెంట్లు మొదలగువాటి విషయమై ఎడిటర్‌ను సంప్రదించగలరు.

**ఎడిటర్ : వై.కె. రాజు, సెల్ : 9346960601,9849134647**

## అత్యధిక అంతరిక్ష నడకలు చేసిన మొదటి మహిళ సునీతావిలియమ్స్



సునీతా విలియమ్స్ అంతరిక్షంలో 194 రోజుల 18 గంటల 15 నిమిషాల పాటు గడిపిన మహిళగా, అత్యధిక అంతరిక్ష నడకలు (మొత్తం 4) వేసిన మొదటి మహిళగా, అత్యధిక కాలం స్పేస్‌వాక్‌లో అంటే 29 గంటల 17 నిమిషాలు గడిపిన మహిళగా రికార్డు సృష్టించింది. ఈమె భారత సంతతికి చెందిన వ్యక్తి.

## అక్టోబర్ 14 ప్రపంచ ప్రమాణాల దినోత్సవం

తయారుచేసే అన్ని వస్తువుల విషయంలో అనివార్యంగా పాటించాల్సిన కొన్ని సాంకేతిక సూత్రాలుంటాయి. స్వచ్ఛందంగా చేసుకునే ఈ నియమావళినే ప్రమాణాలని అంటారు. 14-10-1946న అంతర్జాతీయ ప్రమాణీకరణ సంస్థ (ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డ్స్’ అవతరించి లండన్‌లో తన తొలి సమావేశం నిర్వహించింది. అంతర్జాతీయ స్థాయిలో అన్ని రకాల ప్రమాణీకరణ చర్యలకు ఈ సంస్థ ఆమోదముద్ర వేయాల్సివుంటుంది. ఈ దినోత్సవానికి ఐఎస్ఐతో పాటు ఇంటర్నేషనల్ ఎలక్ట్రో టెక్నికల్ కమిషన్, ఇంటర్నేషనల్ టెలి కమ్యూనికేషన్స్ యూనియన్ తోడ్పాటునందిస్తున్నాయి.

**బైబిల్ గ్రంథంలో మొత్తంలో బంగారము/ సంబంధించిన మాటలు కనీసం 481 వున్నాయి. బంగారపు వస్తువుల పేర్లు కాకుండా, హిబ్రూ భాషలో 'జహాబ్' అంటారు. పసుపు లోహము అని అర్థం. యెహోవా దేవుని గుడారం విషయంలోనే ఈ మటా కనీసం 140 సార్లు వాడబడింది. దేవుని ఆలయంలో వున్న/తయారుచేయబడిన ప్రతీవస్తువు బంగారంతో చేయబడడంగాని/బంగారంతో పొదగబడడంగాని జరిగింది. ఇండియాలో గోల్డెన్ టెంపుల్ స్వర్ణదేవాలయం అని ఒకటుంది. నేను చూసాను-గాని యెహోవా దేవుని ఆలయం ముందు ఏ దేవాలయం పనికిరాదు-పోల్చడం బుద్ధిహీనతే అవుతుంది. భూమిమీద దేవాలయం, దేవాది దేవుడైన యెహోవాది గనుక బంగారం కంటె తక్కువ లోహమేది పనికిరాదు. ఈ దేవాలయం కేవలం పరలోకపు పరిశుద్ధ పట్టణపు మాదిరి మాత్రమే. రాబోయే యెరుషలేము నూతనపట్నం మొత్తం 100% ప్రశస్తమైన బంగారంతో చేయబడుతుంది. పొడిగింపులేమీ వుండవు.**

# క్రైస్తవులు-బంగారం వాడవచ్చా?

**సైమన్ డానీ**

యేసుక్రీస్తు నరావతారుడైనపుడు బంగారమే సమర్పించబడింది. పరలోకంలో ఎక్కడచూచినా బంగారమే, అది బంగారు మయం! అలాగే ఆయన మందిరంలో పనిచేసే సేవకులు (దేవుని సేవకులకు) ఒళ్ళంతా బంగారమే! నిర్గ 28:34, యేసుక్రీస్తు కొమ్మునకు బంగారుదట్టి , ప్రక 1:13, ఆయన తలపై సువర్ణకిరీటం, ప్రక 14:14 పరలోకంలో వస్తువులన్నీ బంగారమే.

యిపుడు దేవాలయమైన నీ శరీరానిపై బంగారం ఉండకూడదని ఎక్కడ ఎవరు చెప్పారు? మరియ, యోసేపులు వివాహసమయంలో బంగారం వాడలేదా? యేసుశిష్యులు, వారి కుటుంబాలలో స్త్రీలు, పురుషులు, బిడ్డలు బంగారం వాడలేదా? అది వాడకంలో వుండబట్టే యేసు ప్రత్యేకంగా చెప్పవలసి వచ్చింది. పండ్రెండుమంది శిష్యుల్ని అంటే సువార్తికులను, సేవకులను పంపేటపుడు మీరు బంగారం తీసుకెళ్ళొద్దన్నాడు. దానికి ఎన్నో కారణాలున్నాయి. మరి ఈనాటి పాస్టర్లు ఎందుకు విశ్వాసుల ఒంటిమీదనున్న మంగళసూత్రాలతో పాటు ఒలిచి తీసేసుకుంటున్నారు? పేతురు ఏమన్నాడు? నా దగ్గర బంగారం లేదన్నాడు. ఈనాటి పాస్టర్లు చేప్పగలరా ఈ మాట? విశ్వాసుల దగ్గర ఉండకూడని బంగారం వీరిదగ్గరెందుకుండాలి?

బైబిల్లో ఉందా? చూడండి ఏముందో, దోపిడీచేయడానికి వాడే రెఫరెన్సులు నేను చెప్తాను. మహాగొప్ప దేవుని సేవకుడైన పౌలు ఎవని వెండినైనను, బంగారమునైనను నేనాశింపలేదన్నాడు. ఈమాట ఈనాటి దేవుని సేవకులు అనగలరా? 1 తిమోథీ 2.9 చూద్దాం. ఇక్కడ మనం వివరంగా నాలుగు విషయాలు చూస్తున్నాము. 1. జడలు, 2. బంగారం, 3. ముత్యములు, 4. మిక్కిలి విలువగల బట్టలు. కొన్ని సంఘాల నాయకులకు ఇవన్నీ కనబడవు. వారికళ్ళు కేవలం బంగారం మీదే వుంటాయి! జడలు వేసుకోవద్దని చెప్పగలడా? ముత్యాలు, ముత్యాలు దండలు, వాడొద్దని చెప్పగలడా? మిక్కిలి విలువగల బట్టలు అంటే పట్టుచీరలు, ఇతర దేశాలనుండి వచ్చిన విలువైన బట్టలు - జీన్స్, షర్ట్‌లు, చీరలు మొ॥ వాడొద్దని చెప్పగలడా? కొంతమంది సేవకులు నాకు తెలుసు, గంజి త్రాగి బ్రతుకుతున్న విశ్వాసుల దగ్గరకెళ్ళి, అమ్మా, నాకు ఈ సంవత్సరం సఫారి సూట్‌కి 2000 రూపాయలు తక్కువైతే మరి నేను తీసుకునేది లేదు అనేవారున్నారు. మరి అమ్మగార్కి ఈ సంవత్సరం పట్టుచీర పెట్టాలని పట్టు బట్టేవారు వున్నారు. పేతురు చెప్పేది 1 పేతురు 3.3లో తెలుగులో "అలంకారము" అనే మాట ప్రదర్శన (ఎగ్జిబిషన్) అనేది అసలు అర్థం. "నన్ను చూడు, నా సోకు చూడు" అన్నట్లుగా వుండకూడదని అర్థం. నేల చవిటిదైతే ఎరువులు వాడక తప్పదు. అలాగే దేవుడిచ్చిన అందం చాలదని మన అందాలు శరీరానికి అంటించుకుంటాము. కాని బైబిల్లో వున్న మహా అందమైన స్త్రీలందరూ వారి అందాన్ని పెంచుకోడానికి బంగారు నగలు వాడినవారే. బైబిల్లో వున్నవన్నీ ఆత్మీయ జీవితానికి సంబంధించినవని కొంతమంది సేవకుల (పాస్టర్లు) అభిప్రాయం. ఇది చాలా తప్పు. ఇక్కడ పేతురుగాని, పౌలుగాని, (తిమోతికి వ్రాసిన వుత్తరం) చెప్పేదేమంటే ఏది ఎక్కువ, దేనికెంత విలువివ్వాలి అన్నదే. యెషయా 3:16 నుండి చదవండి. ఈ వచనాల్లో యెహోవా దేవుని బిడ్డలు సీయోను కుమార్తెలు నడినెత్తినుండి అరికాలు వరకు ఎన్ని రకాల ఆభరణాలు ధరించేవారో చూడండి. అవన్నీ ధరించడంవల్ల దేవునికి **కోపం రాలేదు** గమనించాలి. ఆ అందమైన సీయోను కుమార్తెలకు "గర్వం" పెరిగినపుడు మాత్రమే ఆయనకు పట్టలేనంత కోపం వచ్చింది.

(మిగతా వచ్చే సంచికలో....)

# ఏడు చదివితే ఐటిఐలోకి ప్రవేశం!

క్రైస్తవనాడు ప్రతినిధి, హైదరాబాద్ :

రాష్ట్రంలో ఐటిఐల్లో చేరేందుకు విద్యార్హతను పదవతరగతి నుండి ఏడవతరగతికి తగ్గిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇటీవల సచివాలయంలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమావేశంలో ఈ మేరకు ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. ఇదివరకు పదవతరగతి చదివితే గాని ఐటిఐల్లో చేరుటకు అవకాశముండేదికాదు. ఇప్పుడు ఏడవతరగతి చదివితే చాలు ఐటిఐల్లో ప్రవేశించే అవకాశముందని దీనివల్ల ఐటిఐ చదివే వారిసంఖ్య పెరుగుతుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏడవతరగతినుండి పదవతరగతికి వెళ్లే మధ్యలో మూడు లక్షలమంది విద్యార్థులు డ్రాపౌట్స్ అవుతున్నారని, దీన్ని నివారించేందుకు ఉపాధి అవకాశాలున్న ఐటిఐల్లో చేర్పించాల్సి ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి విధి విధానాలతో సిద్ధంచేయాల్సిందిగా ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఐటిఐ చదివిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, ఈ నేపథ్యంలో ఐటిఐ చదివిన విద్యార్థుల సంఖ్యను పెంచాలని వైఎస్ స్పష్టంచేసారు. అలాగే ప్రస్తుతం ఇంజనీరింగ్ కళాశాలల్లో 1,02,842 విద్యార్థులకు అడ్మిషన్లు లభిస్తుండగా, పాలిటెక్నిక్ కళాశాలల్లో 20,315 మందికే అడ్మిషన్లు లభిస్తున్నాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థుల కన్నా పాలిటెక్నిక్ విద్యార్థుల సంఖ్య బాగా తక్కువగా ఉందన్నారు. డిప్లొమా హోల్డర్స్‌కు డిమాండు ఎక్కువగా ఉందని, ఈనేపథ్యంలో పాలిటెక్నిక్ అడ్మిషన్లు కూడా పెంచాలని నిర్ణయించారు. అలాగే ఇంజనీరింగ్ కళాశాలల్లో రెండవ షిఫ్ట్ కింద పాలిటెక్నిక్ కోర్సులను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని కూడా ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇంజనీరింగ్ కళాశాలల్లో పాలిటెక్నిక్ సీట్లను పరిశ్రమలు, ఎస్ఇజెడ్‌ల సౌజన్యంతో నిర్వహించాలని పేర్కొన్నారు. సమీక్ష అనంతరం సాంకేతిక విద్యాశాఖా మంత్రి ఆర్. చెంగారెడ్డి మాట్లాడుతూ పాలిటెక్నిక్ కళాశాలల్లో 359 అధ్యాపక పోస్టులను నిర్ణయించినట్టు తెలిపారు. ప్రతీ ఏడాది పదివేలమందికి ఉద్యోగ అవకాశాలు వచ్చే విధంగా పాలిటెక్నిక్‌లో మూడు నుండి ఆరు నెలల స్వల్పకాల కోర్సులను ప్రారంభించాలని నిర్ణయించామన్నారు.

# నాలుగైదేళ్లలో భారీగా ఉద్యోగ నియామకాలు

(మొదటి పేజీ తరువాయి...)

చేపడుతున్నామని ఆయన తెలిపారు. ఈ సంవత్సరం 1500 మందిని నియమిస్తున్నామని, వచ్చే నాలుగైదేళ్లలో ఏటా 500 నుంచి 1000 వరకు నియామకాలు చేపడతామని వెల్లడించారు. విదేశీ కంపెనీల్లో చేరిన వారూ తిరిగి వస్తున్నట్టు చెప్పారు. తమ సిబ్బందికి మిగతా సంస్థలతో పోలిస్తే మెరుగైన వైద్య, సామాజిక భద్రత, పదవీ విరమణానంతర సదుపాయాలు కల్పిస్తున్నామని బల్యాన్ తెలిపారు. చమురు, సహజ వాయు రంగాల్లో సుశిక్షితుల్ని తయారు చేసేందుకు ఆంధ్రా యూనివర్శిటీతో కలసి ఇప్పటికే డెల్టా స్టడీస్ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటు చేశామని, ఏయూతో మరింత సమన్వయంతో పని చేస్తామని చెప్పారు. గడచిన ఆర్థిక సంవత్సరంలో ఓఎన్‌జీసీ రూ.15,600 కోట్లకు పైగా లాభాలు ఆర్జించింది. అంతకు ముందు సంవత్సరం కంటే 8 శాతం వృద్ధి సాధించింది. టర్నోవర్‌లో 18 శాతం వృద్ధి నమోదు చేసింది. కాకినాడలో రిఫైనరీ ఏర్పాటుకు సంబంధించి సాధ్యాసాధ్యాల పరిశీలన జరుగుతోందని, సాంకేతిక అధ్యయనం పూర్తయ్యాకే ఏ విషయం చెప్పగలమని ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. తాటిపాక రిఫైనరీ సామర్థ్యాన్ని రెట్టింపు చేస్తున్నామని చెప్పారు. దీని సామర్థ్యం ప్రస్తుతం రోజుకు 500 టున్నులు కాగా, దాన్ని వెయ్యి టన్నులకు పెంచుతున్నట్లు రాజమండ్రి విభాగం ఈడీ, అసెట్ మేనేజర్ ఎ.ఎ.ఖాన్ తెలిపారు. కార్యక్రమంలో రాజమండ్రి విభాగం జనరల్ మేనేజర్ జె.ఎ. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మీటింగులు, చర్చి ఫంక్షన్లు
తదితర అవసరాలకు క్లాత్/ డిజిటల్ బ్యానర్లకై సంప్రదించండి
జెని
సెల్ : 9393121588

# లెక్చరర్ల పదవీ విరమణ వయస్సు పెంపు

క్రైస్తవనాడు ప్రతినిధి, హైదరాబాద్ : డిగ్రీ కళాశాల లెక్చరర్ల పదవీ విరమణ వయస్సును 60 సంవత్సరాలకు పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి శుక్రవారం ప్రకటించారు. కళాశాల అధ్యాపక సంఘాల సమాఖ్య హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరయిన ఆయన ఈ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా వైఎస్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యకళాశాలల్లో సిబ్బంది కొరతను అధిగమించటానికి కాలేజ్‌లకు స్వయం ప్రతిపత్తి కల్పిస్తూ రిటైర్‌మెంట్ వయస్సును 225 మంది ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేశారు. తొలివిడతగా ఇప్పటికే ఉన్న 700 రెసిడెన్షియల్ పాఠశాలలను అభివృద్ధి పరుస్తున్నట్లు సిఎం తెలిపారు. గ్రామీణ రెసిడెన్షియల్ స్కూళ్ళను వ్యతిరేకించటం సరికాదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. 25 వేల కోట్లతో వచ్చే ఆరేళ్లలో 6 వేల రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేయనున్నట్లు వైఎస్ వెల్లడించారు.

'క్రైస్తవనాడు'లో
శుభాకాంక్షలు తెలుపు ప్రకటనలకు
రూ.300/- మాత్రమే!
(ఈ ప్రకటన సైజు)
మీ ప్రకటన ఆంధ్రాలో అనేక ప్రాంతాలవారికి తెలుస్తుందని గుర్తించండి!

# చాకిరేవు

\- ఎడిటర్

## సంఘాలలో బోధకుల - విశ్వాసుల పాత్ర 3

## రహస్య కానుక సాతాను తంత్రం

ప్రభువునందు ప్రియులకు! ఒక మహత్తర వివరణ ఇవ్వాలనుకుంటున్నాం మీరును చదివి ఇందున్న సంగతులను గ్రహించాలని మేమెంతో కోరుతున్నాం కానుకను గూర్చిమనం ఆలోచిస్తూ దేవుని గ్రంధాన్ని పరిశోధిస్తూ ముందుకు సాగుదాం. ప్రార్థనా మందిరాల్లో కానుక ఇస్తున్నప్పుడు రహస్యంగా ఇచ్చువారు అత్యధిక శాతం కనబడతారు. ఎందుకలా ఇస్తున్నారు అని ఆలోచిస్తే ముందుతరం కాపరుల, నాయకుల బోధనలే దానికి కారణమని సులువుగా గ్రహింపవచ్చును. ఒకనాడు అలాంటి బోధనలు విన్న నేటి తరం వారును అదే వరవడిని పాటిస్తున్నారు. అంతేగాని దేవుని ఉద్దేశాన్ని బైబిలునందు ఎరుగుటకు ప్రయత్నించుటలేదని అన్పిస్తుంది. బైబిలును అందున్న లేఖనాలను సరిగ్గా చదవక అక్షరదోషాలతో చదువుటవలనే పాత తరం వారు కానుక విషయమై సరిగా అవగాహన చేసుకొనలేదని మనం గ్రహింపవచ్చును. క్రైస్తవులలో అత్యధిక శాతం వారు సంఘంలోనైనా, బయటైనను ఎవరికైనా కానుకిచ్చునపుడు రహస్యంగా ఇస్తుంటారు.

ఎందుకంటే వారికి అలాగునే బోధింపబడింది కాబట్టి. నేటి తరాలలో అత్యధికులు ఉన్నత విద్యపభ్యసించినవారే. సంఘాలలో కానుకలు రహస్యంగా ఇచ్చువారిలో ఎందరో పండితులు కూడా ఉంటున్నారని మనకు స్పష్టంగా తెలుస్తుంది. విద్యార్హతలు ఉన్న వీరికి బైబిలు అర్థంకాలేదందుమా? వారు సరిగ్గా చదవలేదందుమా? లేక తమకు అవగాహనలోకి వచ్చిన సత్యాన్ని సంఘంలో ఘనంగా ప్రకటించు ధైర్యం లేదందుమా? ఆలోచించండి! బైబిలు కానుకను ఎలా ఇవ్వమంటుంది? రహస్యంగా ఇచ్చేదాన్ని ఏమంటుంది? ఒకసారి లేఖనాలు చదువుదాం. ప్రభువైన యేసుక్రీస్తు పలికిన మాటల్లో "రెండు కాసులు" ఇచ్చిన బీద విధవరాలు ఘనపర్చబడింది. ఆమె కానుక పెట్టెల్లో "రెండు కాసులు" వేయుట ప్రభువు స్పష్టంగా చూసారు. అక్కడున్న వారికి బయల్పరచారు. ఆలాగుననే అక్కడున్న గొప్పవారి కానుకలను గూర్చి కూడా మాట్లాడుతూ వారికున్న సమృద్ధిలో నుండి కొంత ఇవ్వగలిగారని చెప్పారు. ఆలాగుననే దేవుడు కూడా తనకు దశమభాగం ఇవ్వమన్నట్లు పాత నిబంధనలో చూస్తాం. అంటే నూటికి పదిశాతం. అనగా నూటికి పదిరూపాయలు. ఇక్కడ కూడా తేఖనం స్పష్టంగా కానుక ఎంత అని బయల్పరుస్తుంది. సంఘాల్లో కొందరు బోధకులు

### కానుకను రహస్యంగా ఇచ్చేవారి కోసం

కానుకలతో మాకేం పనిలేదు. వాటిపైమేం ఆధారపడం అంటూ గొప్పలు పోతుంటారు. అలాంటి వారు తెలుసుకోవల్సిన సంగతేమంటే కానుకలతో మీకేంపని లేక పోవచ్చు కాని దేవునికి చాలా పని ఉందని తెలుసుకోండి. ఆయన దృష్టి కానుకల పెట్టెపై కూడా ఉంటుందని బీరవిధవరాలు సన్నివేశం బైబిల్లో సాక్ష్యమిస్తుంది. విశ్వసులూ కానుకల విషయంలో బహు జాగ్రత్తగా ఉండండి. మీరేం వేస్తున్నారో మీ సామర్థ్య మేపాటిదో మీరెంత దారాళంగా కానుకలేస్తున్నారో చూసే దేవున్ని కలిగి ఉన్నామని ఎల్లపుడు గుర్తుంచుకోండి లేఖనాలను బట్టి మన క్రియలుండాలే గాని మన కిష్టం వచ్చినట్లుండరాదు సుమా! మొదట్నుండి మేమలాగే చేస్తున్నాం మేమంతే అని అనరాదు. మేము మారలేము అని అసలనరాదు. ఇంతకూ రహస్యంగా ఇచ్చేది ఏమిటి? లేఖనాల్లోనే అదికూడా చూద్దాం. ధర్మమంటే ఏమిటి కలిగినవారు లేనివారికి ఇచ్చేది. తమకు తెలియకపోయినను వారు తమకేమీ ఉపయోగపడకున్నను లేనివారు తమముందు నిలబడి అడిగితే ఉన్నవారు ఇచ్చేది ధర్మము. బిక్షగాళ్లకు మనం వేసేది ధర్మం. ప్రభువైన యేసుక్రీస్తు రహస్యంగా ఇవ్వమన్నది ధర్మం, కానుక కాదు సుమా! గ్రహించండి. లేఖనాన్ని చూడండి.........

**✶ నీవైతే ధర్మము చేయునపుడు "<u>నీ ధర్మము రహస్యముగా నుండు నిమిత్తము</u> "నీ కుడి చెయ్యి చేయునది నీ యెడమ చేతికి తెలియక యుండవలెను**

ప్రియులారా! కానుక - ధర్మములను గూర్చికొంత మట్టుకు తెలుసుకున్నారని నమ్ముతున్నాం బైబిలును మరింత తెలుసుకొనుటకు మీ సందేహాలను వ్రాయండి. తగువివరణ పొందండి. లేఖనాలయందేమి ఉన్నదో గ్రహించి పాటించండి. లేని యెడల దేవుని తీర్పులో దోషులుగా మీరు పరిగణింపబడవచ్చు

లేఖనాలను గౌరవిస్తూ కానుకలను ఇకపై రహస్యంగా వేయరని నమ్ముతున్నాం. ఎందుకంటే రహస్యంగా వేసేది ధర్మం. దేవునికి ధర్మం చేసేంతటిస్థితి మానవులమైన మనకుంటుందా.... ఇంతతెలిసినా ఇంకామేమలాగే చేస్తాం అని మీరంటే దేవునికే ధర్మం చేసే స్థితికి మీరెదిగిపోయారని మా బోటివాళ్ళం దరూ అనుకుంటారు మరియు లేఖనాలను అర్థం చేసుకొని పాటించు స్థితి దేవుడు మీకివ్వాలని ప్రార్థిస్తారు. బైబిలునందు ఎందరికో తెలియని వివరణలు ఎన్నో మీ క్రైస్తవనాడులో ముందు ముందు వస్తాయి. క్రైస్తవనాడు కొరకు ప్రార్థించండి. అదే మీరు మాకిచ్చిన కానుక. బలపరచి పత్రికను విస్తరింపజేయండి.

# తెలుసుకుందాం!

## సైన్స్

- సప్తర్షి మండలం నాగలి ఆకారంలో లేదా గాలిపటం ఆకారంలో ఉంటుంది.
- మనం నడవటానికి కారణం "ఘర్షణబలం"
- భూమిలో 3 పొరలుంటాయి అవి భూపటలం, మాంటిల్ కేంద్రం.
- నీటిని "8 స్టాండర్డ్ సాల్వెంట్" అని పిలుస్తారు
- ఓజోన్ వాయువు వెండి వస్తువుల్ని నల్లగా చేస్తుంది.
- రక్త ప్రవాహాన్ని గమనించడానికి ఉపయోగించేది "పెర్రిక్ క్లోరైడ్"
- శబ్ధం వాక్యూం (శూన్యం) గుండా ప్రయాణించలేదు.
- రకరకాల తేనీటికి పెట్టింది పేరైన చైనాలో 'వైట్‌లీ' అని అమ్ముతారు. అదేమిటంటే కేవలం మరిగించిన నీళ్ళు.
- 'కాల్గేట్' అంటే స్పానిష్‌లో 'వెళ్ళి ఉరివేసుకొమ్మ'ని అర్థం. అందుకే ఆ భాష మాట్లాడే దేశాల్లో ఈ టూత్‌పేస్ట్‌ను మార్కెటింగ్ చేయడం కష్టమైంది.
- ఇంగ్లీషు అక్షరాల్లోని డి.ఎఫ్.పి.ఎస్.టి...లను ఉచ్చరించినపుడు మన నోట్లోంచి ఎక్కువ క్రీములు బయటకు వెళ్తాయి

## చరిత్ర...

- 1678లో బ్రిటన్ పార్లమెంట్ భవనంలోకి రోమన్ క్యాథలిక్కులకు ప్రవేశాన్ని నిషేధించారు.
- 1640 డిసంబర్ 160 ఏళ్ల స్పెయిన్ పాలన నుంచి పోర్చుగల్ స్వాతంత్ర్యం పొందింది.
- 1878 వైట్‌హోస్‌లో తొలిసారి ఫోన్ సౌకర్యాన్ని కల్పించారు. అప్పటి అధ్యక్షుడు రూథర్‌ఫర్డ్ బి.హయెస్ కోసం ఏర్పాటు చేసిన ఆ ఫోన్ నంబర్ '1'
- 1997 నవంబర్ 26న ప్రస్తుత రాష్ట్రపతి ఎ.పి.జె.అబ్దుల్‌కలాం "భారతరత్న"కు ఎంపికయ్యారు
- 1993 నవంబర్ 28న ప్రముఖ పారిశ్రామికవేత్త, భారతరత్న, జె.ఆర్.డి.టాటా జెనీవాలో మరణించారు
- 1963లో భారతదేశపు 16వ రాష్ట్రంగా నాగాలాండ్ అవతరించింది
- అంతరిక్షం నుండి తీసిన భూమి తాలూకా తొలి కలర్ ఫోటాగ్రాఫ్ అందింది
- 1916లో రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్య రాజధాని లాటిన్‌పై చరిత్రలో మొదటిసారి వైమానిక దాడి జరిగింది. ఆ దాడి చేసింది జర్మనీ

## సిల్లీన్యూస్

- కొన్ని కోళ్ళు నీలం, ఆకుపచ్చ రంగుల్లో కూడా గుడ్లు పెడతాయి.
- మేకప్ చేసుకున్న వారిని మంత్రగత్తె నేరం కింద శిక్షించాలని ప్రతిపాదిస్తూ 1770లో బ్రిటిన్ పార్లమెంట్‌లో ఓ బిల్లు ప్రవేశపెట్టారు.
- పుట్టినప్పుడు డాల్మేషియన్ కుక్కలకు మచ్చలుండవు.
- పెప్సీ చైర్మన్ స్టీవ్ రీయిన్‌మండ్ భార్యకు భర్తమీద కోపమొచ్చినప్పుడల్లా కోకాకోలా కొంటుందట. ప్రతీకారమంటే ఇదే.
- స్వపరాగ సంపర్కం కోసం రఫ్లీషియా జాతి పూలు కుళ్ళిపోయిన మాంసంలా వాసన వెదజల్లి కీటకాలను ఆకర్షిస్తాయి.
- పచ్చి ఉల్లిగడ్డ తింటే ముక్కుదిబ్బడ పోతుంది.
- టైప్‌రైటర్ (లేదా కీబోర్డు) లో ఒకే వరుసలోని అక్షరాలతో కూర్చగలిగే పెద్దపదం టైప్‌రైటర్
- ఒకప్పుడు టెన్నిస్‌బంతుల తయారీ కోసం ముడిసరుకుగా ప్రజలు తమ వెంట్రుకలను అమ్ముకునేవారట

  అప్పుడే అరటిపళ్ళు తిన్నవాళ్ళు దోమలను ఎక్కువ ఆకర్షిస్తారు
- ఎలుకలు వాంతి చేసుకోలేవు. అందుకే కాబోలు ఎలుకలమందు బాగా పనిచేస్తుంది

సేకరణ, వివరణ : **వై.ఎల్. రవిరాజు**

✶ విస్తారమైన మాటలలో దోషముండకమానదు



# డియర్ ఎడిటర్...

**'క్రైస్తవనాడు'లో ప్రచురించబడిన ఉత్తరాల్లో లేఖనప్రకారం మమ్మును ఘనపరిచినా లేక హెచ్చరించినా సంతోషంగా స్వీకరిస్తాం. తగు విధంగా స్పందిస్తాం.**

## పాస్టర్ ఎమ్. భాస్కర్, కడప

మీరు పత్రికలో పైన, క్రింద మంచివాక్యములను ప్రచురిస్తున్నారు. అయితే రిఫరెన్సు నెంబర్లు వేయుటలేదు. కారణమేదో తెలియదు. కాని కొందరు అనుభవజ్ఞులైన దైవజనులు రెఫరెన్సు వేయటమే మంచి అని అంటున్నారు. సలహామాత్రమే.

పత్రికలో ఫోటోసైజు కాస్తతగ్గించి అక్షరాలు కాస్తసైజు పెంచితే బాగుంటుంది.

పత్రికలో అందరికి సరిపడు రచనలు వీలైనంతవరకు వేయండి.

ఉదా:- చిన్న పిల్లలను గూర్చి, స్త్రీలను గూర్చి, యవ్వనస్తులను గూర్చి,

పిల్లలకు, స్త్రీలకు సంబంధించి ఇక్కడ చక్కగా వ్రాయగలిగిన వారున్నారు. అందులో నా భార్యకూడా ఉంది. మీ అభిప్రాయం తెలుపగలరు.

***జవాబు:-** పాస్టర్ ఎమ్. భాస్కర్‌కు, మీరు మాపై చూపిన ప్రేమానురాగాలకు వందనాలు. మీ భావాన్ని ఆకళింపు చేసుకున్నాం. పత్రికలో పైన క్రింది వచనాలు నాకున్న కొన్ని కారణాలవల్ల వేయుటలేదు. ఎందుకంటే వాటినిబట్టి యైనను, అవి తెలుసుకొనుటకైనను ఆయా గ్రంధాల్ని పాఠకులు ఆశక్తి కలిగి చదువుతారని, మొదట్లో వేసేవాళం కాదు. కొందరు పాస్టర్లు మమ్మల్ని సంప్రదించి ఎడిటర్‌గారూ ఆ వచనాలు ఎక్కడున్నాయో తెలుసుకొనుటకు బైబిలంతా ఎక్కడని వెతుకుతాం. అసలే మాలో కొందరికి కొంచెం బద్ధకం ఎక్కువ. కాబట్టి మీరే ఏదోఒకటి చెయ్యండి అని చెప్పుట వలన 3వ పేపరునుండి వేసేవాళ్ళం. ఆ వచనాలు ఏ గ్రంథంలోనివో మాత్రం వేసేవాళ్లం. ఆలాగున 15వ సంచిక వరకూ వేసాము.*

*16వ ఎడిషన్ నుండి మరల వేయుటలేదు. దానికి కారణాలు అనేకం. అందు ఎన్నో వాక్యాలు బైబిలునందున్నవా? అని నోరెళ్ళబెట్టిన పాస్టర్లెందరినో గమనించాము. మారాతలు కొన్ని కొందరికి కఠినంగా అన్పించవచ్చు. కాని వాటికి ఆధారం బైబిలే. అందున్న లేఖనాలే. వాటిని బట్టి యే లేఖన వ్యతిరేకంగా ఉన్నవారిని మా ఆర్టికల్స్‌నందు ప్రశ్నించగలుగుతున్నాం. ఎందరినో లేఖనం ప్రకారం హెచ్చరిస్తూ దేవునిలో సరిచేయుటకు ప్రయత్నిస్తున్నాం. అటువంటి వాదోపవాద సంబంధ కారణాలవల్ల కొన్ని లేఖనాల రిఫరెన్సులు బహిరంగంగా వేయుటలేదు. వాటియందు ఆశక్తికలవారు మమ్మును సంప్రదించి ఉత్తరాల ద్వారా పొందవచ్చు.*

*అక్షరాల సైజు పెంచుటవలన మాకు ముద్రణలో మేలే. కాని పాఠకులకు అందించవలసిన మెటీరియల్ తగ్గుతుంది. అది మా అభిమతం కాదు. అక్షరాలు సాధారణ న్యూస్‌పేపర్ సైజుకంటే కొంచెం పెద్దవే? గమనించగలరు!*

*మీ భార్య కూడా మంచి రచయిత్రని తద్వారా దేవుని సేవకురాలని మీ ఉత్తరం వలన గ్రహించాము. మీరు దేవుని ఘనపర్చునట్లు వ్రాసినవేవైనా ప్రచురించుటకు మాకు అభ్యంతరంలేదు. మీరు, మీ భార్యా సేవకులని ఎరుగుటకంటే మంచిమాట నాకు ఈ లోకంలో ఏది లేదని భావిస్తుంటాను. అలా భార్యభర్తలు దేవుని సేవలో తరించుట ప్రభువు మీయందు చూపిన కృపే. భవిష్యత్తులో మీ పిల్లలు కూడా దేవుని సేవలో ఎదిగితేనే సంపూర్ణత. ప్రభువు మనకట్టి సహాయం దయచేయుచునే ఉన్నారు! మన సహవాసం తండ్రియైన దేవునితోను కుమారుడైన యేసుక్రీస్తుతోను వర్ధిల్లునుగాక!*

✶ వివేకియైనవాడు తన విద్యను వాచి పెట్టును

## ఎమ్. జేసుదాస్, పెనికెలపాడు.

క్రైస్తవనాడు పత్రిక నా ఆత్మీయ జీవితానికి ఎంతో ఉపయోగకరంగా ఉంది. దయచేసి పత్రిక మాకొరకు పంపగలరు. సంవత్సర చందా పంపుతాను. మాకొరకు ప్రార్థించండి. మీ కొరకు ప్రతిరోజు ప్రార్థిస్తున్నాము. క్రీస్తు సేవలో సువార్తికునిగా పనిచేస్తున్నాను.

**జవాబు:- సువార్తికులైన బ్రదర్ ఎమ్. జేసుదాస్‌కు మీరు వ్రాసిన ఉత్తరంలోని సంగతులు గ్రహించాము. క్రైస్తవనాడును గూర్చి మీరిచ్చిన సాక్ష్యం మమ్మానందింపజేసింది. మీకు పత్రిక పంపి మరెంతో మిమ్మల్ని బలపర్చాలని మాకూ ఉంది. కానీ ఏంలాభం? ఎంతో ఓపిగ్గా మీరు వ్రాసిన ఉత్తరంలో "మీ అడ్రసు" వ్రాయుట మరచిపోయారు. అందుకు చింతిస్తున్నాము. మీరే కాదు చాలామంది అదే పొరపాటు చేస్తున్నారని మాకొచ్చిన ఉత్తరాలవల్ల గ్రహించాం. దయచేసి పాఠకులు ఈవిషయం గమనించి జాగ్రత్త పడతారనే మేము ఆశిస్తున్నాము. బ్రదర్ జేసుదాసు, మీరు ఈ పత్రికలో మా వివరణ చూస్తే తప్పక మీ అడ్రసు తెలియజేయగలరు.**

## రెవ.అబ్రహాము, నర్సీపట్నం

ప్రభువునందు ప్రియులు, క్రైస్తవనాడు ఎడిటర్ వై.కనకరాజుగార్కి క్రైస్తవనాడు పత్రికను గూర్చి ప్రార్థన చేస్తున్నాం. మీ ఇంటికి వచ్చినపుడు మీరు నన్ను ఆదరించిన విధానం మరువలేకున్నాను. అమ్మగారు, పిల్లరు అందరూ క్షేమమని భావిస్తున్నాను. మీ కుటుంబం గూర్చి, క్రైస్తవనాడును గూర్చి ప్రార్థిస్తున్నాను. మీరు, అమ్మగారు, పిల్లలు ఆనందంగా, ఆత్మీయంగా, దేవుని సేవలో మరెంతో అభివృద్ధి చెందాలని ప్రార్థనలో గుర్తుచేసుకుంటున్నాను. మా పరిచర్యనుగూర్చి కూడా మీరు ప్రార్థించాలని ఆశిస్తున్నాను. మీ పత్రిక నాకు ఆపేసారు. కారణం తెలియదు. అంతా మీ దయ, పత్రికను పంపగలరని ఆశిస్తున్నాను.

**జవాబు : రెవ.అబ్రహాముకు మీ ఉత్తరంలోని భావాల్ని నేనిక్కడ విపులీకరించి వ్రాసాను. ఎందుకంటే మీ మాటలు అందున్న భావాలు ప్రత్యక్షంగా నాకు తెలుసు గనుక, మా కార్యాలయానికి వచ్చిన మీ ఉత్తరాలు అప్పుడప్పుడు నేను మరల మరల చదువుతాను. నాతో మీకున్న అనుబంధం ప్రభువును బట్టి గొప్పది, అమూల్యమైనది. మీ అభిమానానికి పాత్రుని చేసిన మన ప్రభువైన యేసుక్రీస్తుకు స్తోత్రములు. పత్రికా పరిచర్యలో ఉన్న అనేక కారణాలవల్ల చందాదారులను క్రమపద్ధతిలో ఏర్పరచాము. మీరు వ్రాసిందాన్ని బట్టి మీకు క్రైస్తవనాడు పేపరు పంపే ఏర్పాటు చేసాము. అందిన వెంటనే అందినట్లు ఉత్తరం వ్రాయండి. విశాఖ వస్తే మమ్మల్ని తప్పక కలిసి మీ ప్రార్థనా సహవాసంలో మమ్మానందింప జేయండి.**

పాస్టర్ ఎం.భాస్కర్ మాతో పంచుకున్న అనేక అభిప్రాయాలను వీటిలో ఉత్తమైనవి భావించాం. తగు జవాబుతో బలపరచామనే నమ్ముతున్నాం చిరు కానుకను పంపుతున్నాం

చదవండి! చదివించండి!! బలపడండి!! బలపర్చండి!! చదవండి! చదివించండి!! బలపడండి!! బలపర్చండి!!

త్వరలో...

చదవండి! చదివించండి!! బలపడండి!! బలపర్చండి!!

అతి సామాన్య స్థితినుండి.... అసామాన్య స్థితికి...
ఎదిగిన ఎందరో క్రైస్తవ, క్రైస్తవేతరుల
"జీవనయానం" మన ఆధ్యాత్మిక, భౌతిక మేలుల కోసం..
చదవండి! చదివించండి! బలపడండి! బలపర్చండి.

- ఎడిటర్

చదవండి! చదివించండి!! బలపడండి!! బలపర్చండి!! చదవండి! చదివించండి!! బలపడండి!! బలపర్చండి!!

**గమనిక: మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు.**

✶ సరిగా ప్రత్యుత్తరమిచ్చువానికి దాని వలన సంతోషము పుట్టును

# మినిస్ట్రీలు

## చేయవలసినదేమిటి? చేస్తున్నదేమిటి?

ధారావాహికం-19

- ఎడిటర్

## ✶ ఎవడైనను ప్రభువును ప్రేమింపకుంటే వాడు శపించబడును గాక!

## ✦అదృష్టాంకెలు ✦రోజులు ✦రంగులు X యేసుక్రీస్తు ... మీరెటువైపు?

**✶ మీరు దినములను, మాసములను, ఉత్సవకాలములను, సంవత్సరములను ఆచరించుచున్నారు. మీ విషయమై నేను పడిన కష్టము వ్యర్థమైపోవునేమో అని మిమ్మును గూర్చి భయపడుచున్నాను.**

దేవుని వారలారా! మునుపటి సంచికల్లో "కులమా – క్రైస్తవమా" రత్నమా –దేవుని పుత్రరత్నమా" ఆర్టికల్స్ అధ్యాత్మికంగా దేవునిలో ఎదుగుటకు మీకు దోహదపడతాయని నమ్ముతున్నాం. ఇప్పుడు అదృష్టసంఖ్యలు, రంగులు, వాస్తులనే వాటిని బైబిలు కోణంలో పరిశీలిద్దాం. నేటిదినాల్లో క్రైస్తవుల్లో అనేకులు ఇటువంటి నమ్మకాలయందు ఆశక్తి కనబరుస్తున్నారని తెలుస్తోంది. వీటిని విశ్వసించువారు క్రీస్తును ఎలా విశ్వసిస్తూ ఘనపరచగలరనేది అనుమానాస్పదమే సుమా! క్రైస్తవ నాయకులు, పాస్టర్లలో చాలా మంది పైన చెప్పబడినవాటిపై విపరీతనమ్మకాలు, కనబర్చుతున్నారని తెలుస్తోంది. అత్యధ్ధికులు ఏడు పూర్ణాంకె అని చెప్తారు. ఏడుకు ఇచ్చు ప్రాముఖ్యత అంతాఇంతా కాదు. ఏడును ఎంతగా ఘనపరుస్తారో వర్ణింపలేము. వీరు కొన్న ప్రతి వాహనానికి నెంబరు మొత్తం కూడితే 7,9,5, ఇలా వీరికి నమ్మకమైన అంకె వచ్చునట్లు వేయిస్తారు. అలా వేయించినప్పటినుండి తమ వాహనం బాగా నడుస్తుందని, ఎటువంటి ప్రమాదాలు జరగలేదని చేప్తుంటారు. అందువల్ల అలా వేయిస్తున్నామంటూ దానికి బలం చేకూర్చుటకు లేఖనాలను అడ్డుపెట్టుకొంటారు. ఏడు పూర్ణాంకెయని క్రైస్తవులంటే 8 పూర్ణాంకెయని హిందువులనమ్మిక. వారి నమ్మకాలు మనకు అప్రస్తుతం. అయినను ఒకరి ఒక అంకె ఇంకొకరికి ఇంకొక అంకె అదృష్టాన్ని కలిగిస్తాయని చెప్తుంటారు. క్రైస్తవులు అలా చెప్పుట ఎంత వరకు సమంజసం. వీరికి అంకెలే అదృష్టాన్ని, ఆనందాన్ని ఇస్తాయని తలస్తే క్రీస్తు అవి ఇవ్వలేరని పరోక్షంగా చెప్పినవారగుటలేదా. ఆలాగుననే తమ పేర్లలో అక్షరాలుకూడితే వచ్చు మొత్తం సంఖ్య కూడా వీరు నమ్మిన అదృష్టాంకె వచ్చునట్లు చూసుకొంటారు. వీరు నోరు విప్పితే క్రీస్తు అంటారు. ఆచరించేది మాత్రం అంకెలు. రోజులు, వాస్తుపద్ధతులు. కొందరైతే రోజులకిచ్చే ప్రాముఖ్యత అంతా ఇంతాకాదు. ఏమిచేసినా ఆరోజునే చేస్తారు. అలాచేస్తేనే మంచి జరుగుతుందటారు. మొదట్నుండి ఆలాగుననే పాటించామని అందువల్లే నేడు లోకాన ఇంతగొప్పగా బ్రతుకుతున్నామని చెప్పుకుంటుంటారు. అటువంటి క్రైస్తవులెందరినో చూసిన వాళ్ళు పొందు ఆశ్చర్యం అంతింతకాదు. వీరు నమ్ముకున్నది నిజంగా క్రీస్తునేనా అనే అనుమానం మాకొస్తుందని క్రీస్తును పూర్ణంగా విశ్వసించువారు తమలోని భావాన్ని వ్యక్తపరుస్తుంటారు. క్రైస్తవులు దినములను మాసములను చూడరాదని లేఖనం చెప్పుట వీరెప్పుడు వినలేదా? అని అటువంటి నామకార్థక్రైస్తవులను విజ్ఞులైన క్రైస్తవులు పశ్నిస్తున్నారు.

రంగులు శుభాలు తెస్తాయని నమ్ముతున్నక్రైస్తవులు కూడా మనకు పరిచర్యలో తారసపడుతుంటారు. ఇవన్నియును మన ప్రభువైన యేసుక్రీస్తు కంటే గొప్పవా? ఎంత మాత్రమును కావు సుమా! అవన్నియు సృష్టములు. మన ప్రభువైన యేసుక్రీస్తు సృష్టికర్తని బైబిలు ఘనంగా ప్రకటిస్తుంది. అందునుబట్టి క్రైస్తవులందరు వాడుకొనుటమట్టుకు మరుగైపోయే ఆచారాదులను, నమ్మకాలను కట్టిపెట్టాలి. అన్నిటా అంతటా ఘనత మన ప్రభువైన యేసుక్రీస్తుకే ఆపాదించాలి. మన బ్రతుకులలా మలచుకోవాలి. క్రీస్తు కంటే లోకాన ఉన్న క్షయమైన వాటిని ఘనపర్చితిమా మనకంటే అమాయకులు ఎవరూ ఉండరని గ్రహించుకుందాం. మనక్రైస్తవ జీవితం, ప్రయాస, పోరాటం క్రీస్తును ప్రకటించుటలో మనకున్న ఆరాటం వ్యర్థకావచ్చునని గుర్తెరిగి జాగ్రత్తపడి ప్రభువునే మహిమపరుద్దాం. తండ్రియైన దేవుడు మన బ్రతుకులలో కోరేది ఆశించేది అదేనని గ్రహించుకుందాం.

(ఇంకాఉంది)

## రైల్వే ఎన్నికలకు 25న నామినేషన్లు

క్రైస్తవనాడు ప్రతినిధి, న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా రైల్వే గుర్తింపు కార్మిక సంఘాల కోసం జరగనున్న ఎన్నికల్లో పోటీచేసే సంఘాలు ఈ నెల 25న ఆయా జోనల్ కార్యాలయాల్లో తమ నామినేషన్లను దాఖలు చేయాల్సి ఉంటుంది. ఈ మేరకు రైల్వేబోర్డు అధికారిక ప్రకటన వెలువరించింది. వేర్వేరు షిప్టుల్లో పనిచేసే కార్మికులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా నవంబరు 26, 27, 28 తేదీల్లో ఎన్నికలను నిర్వహించనున్న విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో పోటీచేయడానికి తగిన అర్హతలున్న కార్మిక సంఘాలు నామినేషన్ ఫారాలను రైల్వే వెబ్‌సైట్ నుంచి తీసుకొని 25వ తేదీ సాయంత్రం 5 గంటల్లోగా సమర్పించాల్సి ఉంటుంది. వాటిని రిటర్నింగ్ అధికారులు 30వ తేదీలోగా పరిశీలించి, చెల్లుబాటైన నామినేషన్ల 31న ప్రదర్శిస్తారు. నవంబరు ఒకటో తేదీన నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం కల్పిస్తారు. తుది జాబితాను రెండో తేదీన ప్రదర్శిస్తారు. 26, 27, 28 తేదీల్లో ఉదయం 8 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య ఎన్నికలు నిర్వహిస్తారు. ఎన్నికల తీరుపై ఏమైనా అభ్యతరాలుంటే వాటిని 29న స్వీకరించి, అవసరమైన చోట రీపోలింగ్‌ను డిసెంబరు 1న చేపడతారు. అదే నెల మూడో తేదీన ఓట్ల లెక్కింపును చేపట్టి, ఫలితాలు ప్రకటిస్తారు. మొత్తం షెడ్యూలు వెల్లడి కావడంతో రైల్వేలో వాతావరణం వేడెక్కుతోంది. కార్మిక, ఉద్యోగ వర్గాలను ఆకట్టుకునేందుకు కార్మిక సంఘాల నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. పలుచోట్ల సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు.

## ఎడిటర్ ఫోన్ నెంబర్ మారినది

**గమనించగలరు**

**సెల్ : 9346960601, 9849134647**

## కరెంట్ ఎఫైర్స్

1. ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ ఛైర్మన్‌గా దేవులపల్లి అమర్ పదవీకాలాన్ని మరో రెండేళ్లపాటు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.
2. ఉద్యోగులకు చక్కటి పని వాతావరణం కల్పిస్తున్నందుకు హిందుస్థాన్ పెట్రోలియం కార్పోరేషన్‌కు ప్రతిష్ఠాత్మకమైన అంతర్జాతీయ అవార్డు ఆసియన్ సిఎస్ఆర్ 2007' లభించింది. ఆసియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, చెమొయిల్ సంయుక్తంగా అందించే ఈ అవార్డును 14 దేశాల నుంచి వచ్చిన 117 కంపెనీలతో పోటీపడి హెచ్‌పిసిఎల్ దక్కించుకుంది.
3. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన భూతలం నుంచి భూతలంపైకి ప్రయోగించే అగ్ని-1 క్షిపణిని భారత రక్షణశాఖ బాలాసోర్ సమీపంలోని వీలార్‌ద్వీపం నుంచి విజయవంతంగా పరీక్షించింది. అణ్వాయుధులను సైతం మోసుకుపోగల ఈ మధ్యంతర శ్రేణి క్షిపణికి 700 కి.మీ. వరకు వెళ్లగలిగే సామర్థ్యముంది.
4. మొట్టమొదటిసారిగా మానవశక్తితో నడిచే బోటులో ప్రపంచాన్ని చుట్టి జ్రాసన్ లూయిస్ ప్రపంచ రికార్డు సృష్టించాడు. ఈయన 1994 జులై 12న స్టీవ్ స్మిత్ అనే సహచరుడితో కలిసి 'మోక్ష' అనే పడవలో ప్రపంచాన్ని చుట్టడానికి బయలుదేరాడు. అయితే 1999లో హవాయ్‌లో స్టీవ్ స్మిత్ వెనుదిరగడంతో ఈయనొక్కడే ప్రపంచాన్ని చుట్టివచ్చాడు.
5. ప్రముఖ న్యాయ, రాజ్యాంగ నిపుణుడు ఎల్ఎం సింఘ్వీ కన్నుమూశారు. సింఘ్వీ గతంలో భారత హైకమిషనర్‌గా పనిచేశారు.
6. భారత అణుశక్తి కార్పొరేషన్ (ఎన్‌పిసిఐఎల్) ఛైర్మన్ డాక్టర్ శ్రేయన్స్ కుమార్ జైన్ ప్రపంచ అణు నిర్వహణ సంఘం (వానో) అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ పదవికి ఎంపికైన తొలి భారతీయుడీయన.
7. సునామీ ప్రమాదం పొంచి ఉన్నప్పుడు ముందుగానే హెచ్చరించే ఓ వ్యవస్థను హైదరాబాద్‌లోని జాతీయ సముద్ర పరిశోధన, సేవల కేంద్రం (ఐఎన్‌సిఒఐఎస్) రూపొందించింది. సముద్ర అంతర్భాగంలో భూకంపం ఏర్పడిన 30 నిమిషాల్లోపే సునామీ హెచ్చరికలు జారీ చేసే పరిజ్ఞానాన్ని కనుగొన్నామని (ఐఎన్‌సిఒఐఎస్) డైరెక్టర్ శైలేష్ నాయక్ తెలిపారు.
8. బ్రిటన్‌లో ధనవంతుల్లో అత్యధిక ధనవంతుడు అలన్ రుఫస్ అలియాస్ అలన్ 'ది రెడ్' అని లండన్‌కు చెందిన ది సండేటైమ్స్ పేర్కొంది. ఆయన ఈలోకం విడిచిపోయి 914 సంవత్సరాలు గడిచిపోయినా బ్రిటన్‌లో ఇప్పటికీ ఆయనే పరమ ధనవంతుడని తెలిపింది. 'రిచ్‌లిస్ట్' (ధనవంతుల జాబితా) రూపొందించే ఫిలిప్ బెరెస్‌ఫోర్డ్, ఎబెరిస్ట్‌వైత్ విశ్వవిద్యాలయం చరిత్ర విభాగం ప్రొఫెసర్ బిల్ రూబిన్‌స్టీన్ 'ది రిచెస్ట్ ఆఫ్ ది రిచెస్ట్' (ధనవంతుల్లోనే ధనవంతులు) పేరుతో కొత్త జాబితా తయారు చేశారు. బిల్‌గ్రేట్స్ సంపదకన్నా రుఫస్ ఆస్తి మూడు రెట్లు హెచ్చు దాని ఇప్పటి విలువ 81.33 బిలియన్ పౌండ్లు (రూ.6,54,706 కోట్లు)! ఈకొత్త జాబితాలోని 250 మంది మహాధనవంతుల్లో అలన్‌దే మొదటిస్థానం.

RNI APTEL/2006/17980



# ఒంగోలులో యుపిఎఫ్ ప్రారంభం



బాప్తిస్మానికి సిద్ధపాటు...

ఒంగోలులో సిస్టర్ జి.సుగుణమ్మ ఆధ్వర్యంలో యుపిఎఫ్ వారి పరిచర్యలు ఈనెల మొదటితారీఖు నుండి ప్రారంభించబడినవి. పరిసరప్రాంత కాపర్లెందరో పాల్గొని మేమూ యుపిఎఫ్‌లో పాలిభాగస్తులమగుట మాకు ఆశీర్వాదమని చెప్పుకున్నారు. విశాఖలో 18సం॥ల క్రితం అతిసామాన్యంగా ప్రారంభించబడిన యుపిఎఫ్ నేడు దేశమంతా విస్తరించుటచూస్తే ఆశ్చర్యమనిపిస్తుంది. ప్రారంభోత్సవంలో పాల్గొన్న ప్రతి కాపరి ఎంతో ఆనందంతో కనిపించారు. దేవుడు తమ మొర ఆలకించాడని సాక్ష్యమిచ్చారు. బిషప్ డా॥కె.జాన్‌పీటర్ యుపిఎఫ్‌ను ఒంగోలులో ప్రారంభించుటకు ఇష్టపడి ప్రారంభించుట దైవసంకల్ప మెమోయనిపిస్తుందని భావించారు. మునపటి రోజులలో కూడా ఎందరో అలాగుననే సంస్థలు ప్రారంభించి తమచే డబ్బులు మెంబరుషిప్పుల కొరకు కట్టించుకొని మరికనబడలేదని చెప్పారు. వారెలాంటివారో తెలియకున్నను దేవునియందలి ప్రేమతో తమకేమైనా మేలు జరుగుతుందని భావించి కట్టామన్నారు. అందువల్ల అప్పటినుండి ఏదైనా సంస్థలో జాయిన్ అవ్వాలంటే ఆలోచించాల్సి వస్తుందన్నారు. ఇప్పుడైతే దేవుడు మాకు యుపిఎఫ్ విశాఖవారి కార్యాలు ముందు బయల్పరచి తరువాత యుపిఎఫ్ వారిని మా ఒంగోలు పంపించారని ఆనందంతో చెప్పారు. యుపిఎఫ్‌లో కొనసాగుట మాకెంతో ఆనందాన్నిస్తుందని ప్రకటించారు. సిస్టర్ సుగుణమ్మ మంచి ప్రార్థనాపరురాలని ఆమె యుపిఎఫ్‌ను ఒంగోలులో మరింత ముందుకు తీసుకెళ్ళుటలో కృతకృత్యురాలవాలని వారు ఆశిస్తున్నారు. ఆమె కూడా తన సేవాపరిచర్యలో బహుజాగ్రత్తవహించి, యుపిఎఫ్‌ను ముందుకు నడిపించుటలో జాగరూకతవహించాలి. మునుపటి రోజులలో కాపర్లు పడిన బాధలు ఆమెకు తెలుసుకాబట్టి యుపిఎఫ్ అభివృద్ధిలో మరింత జాగ్రత్తవహించాలి. యుపిఎఫ్‌కు ఆదరించుటయే తెలుసనే సంగతి ఒంగోలు పరిసరప్రాంత కాపర్లకు, విశ్వాసులకు స్పష్టంగా కనిపించునట్లు సిస్టర్ సుగుణమ్మ జాగ్రత్తవహించాలి. ముందుముందు రోజుల్లో ఒంగోలు యుపిఎఫ్ చేయుకార్యాలెలా ఉంటాయో చూడాల్సిందే. ఆనాటి కార్యక్రమంలో యుపిఎఫ్ తరపున జి.కృపావరం, జె.సి.ఆల్బర్ట్‌లు పాల్గొని ప్రార్థనలో నడిపించారు, వాక్యం బోధిస్తూ ఆనాడు బాప్తిస్మం పొందినవారికి ప్రభువులో జీవించుటకు తగు జాగ్రత్తలు చెప్పారు. రక్షణను కడవరకు కాపాడుకోవాలని హితవు పలికారు. యుపిఎఫ్ వారితోపాటు క్రైస్తవనాడు ఎడిటర్ వై.కనకరాజు సభలో పాల్గొని ముగింపు ప్రార్థనచేసారు. రాబోవు దినాలలో బిషప్ డా॥కె.జాన్‌పీటర్ మరియు యుపిఎఫ్ సేవలు ప్రభువునందు బహుబలంగా వాడబడాలని కోరుకున్నారు. ఆనాడు వచ్చినవారందరిని బిషప్ డా॥జాన్‌పీటర్ మరియు వారి కుటుంబం కొరకు అనుదినప్రార్థనలలో గుర్తుచేసుకోవాలని యు.పి.ఎఫ్.విశాఖ వారు చెప్పారు.


సిస్టర్ సుగుణమ్మ ఆధ్వర్యంలో యుపిఎఫ్ పాస్టర్లకు సన్మానం

## వేపాడలో...

# క్రీస్తు రక్షణ సువార్త సభలు




వేపాడ, క్రైస్తవనాడు ప్రతినిధి:- పాస్టర్ జాన్‌మార్క్ ఆధ్వర్యంలో షారోన్ ప్రార్థనామందిరంలో యుపిఎఫ్ ఆనవాయితీగా జరిపే వార్షికోత్సవ వేడుకలు మూడుదినాలు జరిగాయి. చివరిరోజు పాస్టర్స్‌ఫెలోషిఫ్‌లో ప్రసంగించుటకు యుపిఎఫ్ అధినేత బిషప్ డా॥కె.జాన్‌పీటర్ వచ్చారు. కాపరులు బలపడునట్లు బోధించుటలో ఆయనదిట్టన్న సంగతి యుపిఎఫ్‌వారికి తెలిసిన సంగతి ఆనాడు ఫిలిప్పీ 3:17-21 వరకు గల వాక్యాన్ని వివరించారు. క్రీస్తును వెంబడించునపుడు మనం సిలువ వేసుకున్నవారముగా లోకానికి కనబడాలని చెప్పారు. సిలువ అంటే శ్రమలకు సాదృశ్యమని చెప్పారు. క్రీస్తుకొరకు మనకెటువంటి శ్రమలొచ్చినా ఆనందించాలన్నారు. ఇందుకు భిన్నంగా ఎవరైనా ఉంటేవారు క్రీస్తుకు దాసులు కాలేరని లేఖనం చెప్పినట్లు వారు కేవలం కడుపుకే దాసులని వివరించారు. సేలకులైన మీరు ఎలా ఉన్నారు? మీ ఆలోచనావిధానలెట్లున్నాయి? అని నిరంతరం మిమ్మల్ని మీరే పరీక్షించుకోవాలన్నారు. సేవలో అటువంటి జాగ్రత్తలు కలవారందరూ సంఘంలోను, లోకంలోను ఘనపర్చబడుదురని హితవు పలికారు. ఆనాటి ప్రసంగం విన్నవారికి నిజమేకదా! సేవకులందరూ అలా ఆలోచించి పనిచేస్తే ఎంత బాగుండును అనిపించింది. కొందరు సేవలో బిషప్ డా॥కె.జాన్‌పీటర్ చెప్పినట్లున్నను అందరూ అలాగున పరిచర్యచేసేలాగున ప్రార్థించవలసిన అవసరత ప్రతి క్రైస్తవ కుటుంబంపైనా ఉందని గుర్తెరిగి ప్రార్థిద్దాం! - ఆమెన్ (అట్లవునుగాక)


కాపరులు, విశ్వాసులు

**విజయనగరం యేసుప్రేమాలయంలో జరిగిన స్త్రీలసహవాసములో, బైబిలు పండితులకు, స్టూడెంట్లకు, బైబిలునందు ఆసక్తితో నేర్చుకొను అభిలాష కలిగిన విశ్వాసులకు ఆధ్యాత్మికంగా బలపర్చుతూ సాగిన ప్రసంగ వివరాలు తదుపరి సంచికలో మీకోసం... చదవండి! ఆధ్యాత్మికంగా బలపడండి!! అనేకులకు తెలియపర్చండి!!!**

# క్రైస్తవనాయకులు, విశ్వాసులకొకమాట!




✶ మా ద్వారా ప్రతి స్థలమందును క్రీస్తును గూర్చిన జ్ఞానము యొక్క సువాసనను కనుపరచుచు ఆయనయందు మమ్మును ఎల్లప్పుడు విజయోత్సవముతో ఊరేగించుచున్న దేవునికి స్తోత్రము.

ప్రియులారా! నేడు ప్రతివర్గానికి ఒక పత్రిక, ఒక టివి ఛానల్ కావాలనే ధోరణి స్పష్టండా కనబడుతుంది.మనకైతే టివి చానల్లు పత్రికలు ఉన్నాయి. వాటిని బలపర్చువారే కరువయ్యారు. క్రైస్తవేతరులైతే ఈ విషయంలో మనకు భిన్నంగాఉండి బలపరిచేవారిగా కనబడ్తున్నారు. వారి వారి అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ తమ ఉనికిని లోకానికి ఘనంగా తెలియజేస్తున్నారు. మనవాళ్ళలో ఈ విషయంపై పెద్దగా ఆశక్తిలేదని నా అనుభవం చెప్తుంది. ఎందుకూ అని ఆలోచిస్తే నాయకుల లోపం స్పష్టంగా కనబడ్తుందనేది నిర్వి వాదాంశం. మినిస్ట్రీల అధిపతులు, నాయకులు ఎవరైనా కానీవండి వారికేదో క్లిష్ట పరిస్థితులు ఎదురైతేనే మీడియా గుర్తొస్తుంది. అయితే వారు చెప్తున్నదీ ఆలోచింపదగినదే. అదేదనగా నేడు అనేక పత్రికలు పుడ్తున్నాయి. ఏది ఉంటుందో ఏది ఉండదో తెలియట్లేదు. మునుపటిరోజుల్లో మాకొక పత్రికొచ్చేది. మేము ఆదరించాము. తరువాత అది రావట్లేదు. రావట్లేదని మేం చాలా బాధపడ్డాం. ఇలాంటి అభిప్రాయాలే క్రైస్తవనాయకులు, విశ్వాసులు ఎందరో మాతోకూడా చెప్పారు. వారందరికి క్రైస్తవనాడు విన్నపం ఏమంటే.... మీకొచ్చే పత్రిక రిజిస్ట్రార్ ఆఫ్‌న్యూస్‌పేపర్స్ ఇండియా (RNI) వారి అనుమతి పొందిందా? పోస్టల్‌శాఖ అనుమతితో తక్కువఖర్చుతో మీకొస్తుందా? అని ముందుగా చూడాలి. అపుడు కొంత నమ్మాలి. తరువాత పత్రికలో ప్రస్తావించబడుచున్న అంశాలేమిటి అని చూడాలి. **మన ప్రభువైన యేసుక్రీస్తుని ఘనపర్చని ఏపత్రికైనా దేవుని దృష్టిలో గుర్తింపులేనిదేనని తెలుసుకొనుట క్రైస్తవులకు ప్రాముఖ్యమైన సంగతని గుర్తెరగాలి.** పత్రికలో ప్రభువుని ఏవిధంగా ఘనపరుస్తున్నారు. బైబిలుకు పత్రిక వారు ఇచ్చే స్థానమేమిటి. పత్రిక దేశకాలమాన పరిస్థులను తెలియజేస్తుందా. మన కుటుంబానికి ఆశీర్వాదకరంగా ఉంటుందా. మనపిల్లలకు తెలివితేటలు పెపొందింపజేయు శీర్షికలున్నాయా? అన్నివిధాలా ప్రభువుకు మహిమకరంగా ఉందా. మనబ్రతుకులను ప్రభువులో తీర్చిదిద్దుతూ సరిచేయు శీర్షికలున్నాయా. పక్షపాతంలేకుండా అందర్నీ ప్రభువులో నడిపించునట్లు ఖండిస్తూ, సరిచేయు వ్రాతలు అందున్నవా. మొదలగు ప్రాముఖ్యమైన అంశాలు పత్రికలో ప్రస్తావించ బడుచున్నవా లేదా అని చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. అటువంటి ప్రత్యేకతలున్న ఏ పత్రికైనా నిలబడుతుంది. దాన్ని బలపరచవలసిన బాధ్యత మీదే. మీరు కోరు అంశమ్మైదైనా అది భారత రాజ్యాంగానికి లోబడేదైతే క్రైస్తవనాడు ఘనంగా ప్రకటిస్తుంది. క్రైస్తవలోకం ఆధ్యాత్మికంగా ప్రభువులో ఎదుగుటకు ఒక బలమైన సాధనంగా క్రైస్తవనాడు ఉంటుందని ఒకసారి చదివితే మీకే స్పష్టంగా తెలుస్తుందనే నమ్మకం ఎడిటర్‌గా నాకుంది. మీరందరూ ఆదరించినట్లైతే నేటి దినాల్లో క్రైస్తవనాడు క్రీస్తుని ఘనంగా ప్రకటించు పత్రిక అని వేనోళ్ళ కొనియాడబడునట్లు తీర్చిదిద్దుతాం. మరిన్ని క్రొత్త శీర్షికలతో మీ ముందుంటాం. పక్షపాతం ఏకోశానాలేని పక్షపత్రిక క్రైస్తవనాడు అని జగమెరుగునట్లు మావంతు బాధ్యతమేం సంపూర్ణంగా నిర్వర్తించుటకు ప్రయత్నిస్తాం. మాకొరకు ప్రార్థించుడి.



Printed & Published and Edited, Owned by Y.Kanaka Raju, 17-108, Sanjay Gandhi Colony, Hanumanthavaka Junction,opp. L.V. prasad Eye Institute, Visakhapatnam - 530 040, Andhra Pradesh, Ph : 9346960601,9849134647. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam - 20